తొలి సమయం

శుక్రవారం , 19 - 12 -2025

## వెంకటాపూర్ నూతన సర్పంచును సన్మానించిన మండల నాయకులు



**తొలి సమయం శ్రీరంగాపూర్ డిసెంబర్ 18**

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సూరగోని భారతి ఎల్లా గౌడ్ ఉప సర్పంచ్ సామెల్ ను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల నాయకుడు బీరం రాజశేఖర్ రెడ్డి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమయ్య యువ నాయకులు విజయ్ కుమార్ రాము గౌడ్ మెంబర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొని గ్రామానికి మంచి పనులు చేపట్టి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామం నూతన సర్పంచులు కోరడం జరిగింది.

# న్యాయవాదుల 5వ రాష్ట్ర సదస్సుకు తరలి రండి

**పరకాల, భూపాలపల్లి, ములుగు లో గోడ ప్రతుల ఆవిష్కరణ**

**భూపాలపల్లి, ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షుల పిలుపు**



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ డిసెంబర్ 18:**

సామాజికన్యాయం, న్యాయవాద హక్కులు, రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్ పి ఎ) 5వ రాష్ట్ర మహాసభలకు న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై సదస్సును జయప్రదం చేయాలని భూపాలపల్లి, ములుగు జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసాచారి, వేణుగోపాలచారి లు పిలుపునిచ్చారు. ఈ నెల 20 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు ఐ ఎల్ పి ఎ 5వ రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను గురువారం భూపాలపల్లి ములుగు జిల్లా కోర్టుల ఆవరణలో విడుదల చేసి వారు మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలకు రక్షణ చట్టాలున్నాయని ప్రజల హక్కుల కోసం నిరంతరం వాదించే న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం వల్లనే న్యాయవాదులపై, జడ్జీలపై దాడులు జరుగుతున్నాయని, హత్యలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ 80 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో ఇంకా అసమానతల సమాజం కొనసాగడం శోచనీయమని వారు అన్నారు. సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన ఉన్నత విద్యావంతులైన న్యాయవాదులు చైతన్యం చెందడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మహిళా సమానత్వం, ఆయా వర్గాలకు సమ న్యాయం జరగాలని న్యాయవాదులతో పాటు ప్రజలను చైతన్యం చేస్తున్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో పని చేస్తున్న ఐ ఎల్ పి ఎ మెజార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, సామాజిక న్యాయం కోసం కోర్టుల్లో వాదించే న్యాయ శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకపోవడం వల్ల న్యాయశాఖలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి అణగారిన వర్గాలకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు. న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం కల్పించడం ద్వారనే బహుజన సమాజాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న పోరాటంలో న్యాయవాదులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 న కొత్తగూడెంలో జరుగు రాష్ట్ర సదస్సులో రాజ్యాంగ విలువలు – ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజల హక్కులు, ఇ డబ్ల్యు ఎస్ కు లేని నిబంధన ఓబీసీ లకు ఎందుకు, మహిళా కోటాలో బహుజన కోటా, న్యాయవాద రక్షణ చట్టం అనే నాలుగు అంశాలపై జరుగు సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ హై కోర్టు జడ్జి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి టి చిరంజీవులు, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షులు సుజాత కె చౌదంటే, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత,కర్ణాటక సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, సుభాస్ చంద్ర బోస్, డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు లు హాజరవుతారని తెలిపారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు పంచగిరి బిక్షపతి, మెరుగు రవీందర్ భూపాలపల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బల్ల మహేందర్, లైబ్రరీ సెక్రటరీ అక్షయ, స్పోర్ట్స్ సెక్రటరీ ఇందారపు శివకుమార్, పరకాల సీనియర్ న్యాయవాది పొన్నం రాజిరెడ్డి, పి.వెంకటరమణ, లక్కం శంకర్, దొగ్గెల రమేష్, తడక సురేష్, రమేష్, పవన్ కుమార్, భూపాలపల్లి న్యాయవాదులు పుప్పాల శ్రీనివాస్, కూనూరు సురేష్, ఎదులాపురం శ్రీనివాస్, రఫీక్, చిరంజీవి, మధురాక్షి, తిరుమల, లావణ్య, వసంత, కవిత, సైండ్ల నాగరాజు, షేక్ మొయినుద్దీన్, ఆనందరావు, మడిపల్లి రజనీకాంత్, నీలం ప్రశాంత్, లతీఫ్, అనిల్, శ్రీనివాస్, రాజేందర్, కూనూరు రంజిత్ గౌడ్, ములుగు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి, ఉపాధ్యక్షులు మేకల మహేందర్, ట్రెజరర్ బానోతు స్వామిదాస్, సంయుక్త కార్యదర్శి ఓరుగంటి రాజేందర్, స్పోర్ట్స్ సెక్రటరీ రాచర్ల రాజుకుమార్, ములుగు న్యాయవాదులు వెంకటేశ్వరరావు, బి చంద్రయ్య, బల్ల ప్రతాప్, రంగోజు సూర్యం, లావణ్య, మన్సూర్ అలీ, అర్చన, గౌడి శ్రావ్య, కవిత నాతి, రాజ్ కుమార్, అరుణ్ కుమార్, చిరంజీవి, విజయ్, కల్తీ కుమారస్వామి, ప్రణయ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆదరించారు.. చేసి చూపుతా



**గుడిబడి తండ సర్పంచ్ బానోత్ అభిరామ్ నాయక్**

**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 18**

ఆదరించారు.. అభివృద్ధి చేసి చూపుతా అని గుడిబండ తండ సర్పంచ్ అభిరామ్ అన్నారు. చిన్న వయసులోనే అభిరామ్ నాయక్ (23) విజయం సాధించారు.తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలందరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకొంటాను అని, రాబోయే రోజుల్లో గుడిబండ తండను ఆదర్శవంతంగా అభివృద్ధి చేసి చూపుతానని ఆ గ్రామ సర్పంచ్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బానోత్ అభిరామ్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు.అతి పిన్న వయసులో (23)సర్పంచ్‌గా రికార్డు సృష్టించారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అతి చిన్న వయసులో సర్పంచ్‌గా గెలుపొందిన అభిరామ్ నాయక్ అందరి దృష్టిని ఆకర్షించారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అభిరామ్ నాయక్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ... తమ్ముడు నాలాగేచిన్నవయసులోనే ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది.పార్టీ కోసం కష్టపడే వ్యక్తులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది. అభిరామ్ నాకు తమ్ముడి లాంటి వాడు.గ్రామాభివృద్ధిలో తన పూర్తి సహ కారం ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.ఈ సం దర్బంగా అభిరామ్ నాయక్ మాట్లాడుతూ... తన గెలుపుకు సహకరించిన నాయ కులకు, కార్యకర్తలకు, యూత్ సభ్యులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. యువత తలచుకుంటే మార్పు సాధ్యమని ,తన గ్రామాన్ని అన్ని రంగాల్లో గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గుడిబడి తండను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, ఎమ్మెల్యే ఆశీస్సులు, ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, వాంకుడోత్ సోమ్లా, మల్లారెడ్డి,వెంకన్న,బొజ్జ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు జరిపించిన నర్సింహులపేట మండల ప్రజలందరికీ కృతజ్ఞతలు ఎస్ సురేష్




**తొలి సమయం నర్సింహులపేట డిసెంబర్ 18 :**

నర్సింహులపేట మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల గ్రామ ప్రజలు ప్రశాంతంగా ఎన్నికలు జరిపించినందుకు , వివిధ ప్రజా ప్రతినిధులు ,ప్రజలు, మరియు గ్రామ సిబ్బంది, లీడర్లు, వివిధ పార్టీల నాయకులకు, ఆరోఓ లకు, పోలీస్ సిబ్బందికి, ఎన్నికలు సహకరించిన ప్రతీ ఒక్క ఆఫీసర్లుకు కృతజ్ఞతలు చెప్పారు...

# కుష్ఠు వ్యాధి నిర్మూలనే లక్ష్యం

**వైద్య ఆరోగ్య శాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**

**నేటి నుంచి ఇంటింటా సర్వే**

**లక్షనాలు ఉన్న వారికి బహుళ ఓషధ చికిత్స**

**అందేలా కార్యాచరణ.**

**తొలి సమయం తొర్రూరు డిసెంబర్18**

నేటి నుండి తొర్రూరు డివిజన్ పరిధిలోని (5) ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిదిలోని అన్ని గ్రామాల్లో ఇంటి%శీ%టా సర్వే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలలో భాగంగా కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రతీ సంవత్సరం (6)ఆరు నెలలకు ఒక సారి ఇంటింట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో %ూజణజ% లెప్రసీ కేసు ఢిటెక్షను సర్వే నిర్వహింస్తూంధని ఇందులో భాగంగానే 18డిసెంబర్ నుండి 31 డిసెంబర్ వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి సర్వే కోసం తొర్రూరు పరిధిలో 81 మంది ఆశా వర్కర్లు, 22 మంది సూపర్ వైజర్ లు, ఒక నోడల్ పర్సన్లు సర్వే నిర్వహి స్తున్నారు. ప్రస్తుతం తొర్రూరు డివిజన్ పరిధిలో కుష్ఠు వ్యాధిబారిన పడిన 27 మం దికి చికిత్స అందిస్తున్నాము. %ఖజూష్ట్రఎ% తొర్రూరు పరిధిలో మాత్రము 7 గురికి చికిత్స పొందుతున్నారు. వ్యాధి లక్షణాలు: చర్మము పైన స్పర్శ లేని రాగి రంగు, ఎరుపు, గోదుమ వర్ణము, గల మచ్చలు. మెరిసే జిడ్డుగల చర్మం, కను బొమ్మలు రాలి పోవడం,చేతులు కాళ్ల కు బొబ్బలు రావడం, చేతి వెళ్లు వంకర పోవడం, చల్లని, వేడి వస్తువులను గుర్తించక పోవడం,ముక్కు



దిబ్బడ, ముక్కు నుండి రక్తం కారడం, వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాది రావడానికి గల కారణాలు:ఇది ఒక మైక్రో బాక్టీరియాంలెప్రీ అనే ఒక సూక్ష్మ క్రిమి వలన కలిగే వ్యాధి. ఇది ఒకరి నుండి ఒకరికి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ఇది వంశ పారంపర్యంగా వచ్చే వ్యాది కాదు.

ఇది సామాన్య మైన అంటూ వ్యాది.

ప్రజలు సహకరించాలి: కుష్టు వ్యాది నిర్మూలన కోసం ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రజలు సహకరించాలని, మచ్చలు ఉన్న వారిని సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో చూపించి చికిత్స అందించడం జరుగుతుందని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తెలిపారు.